ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 67 | శనివారం 08-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## "మారనున్న తెలంగాణా రాజకీయ స్వరూపం"

# నాందిగా నిలిచిన రెండు ఎమ్మెల్సీలు

**ప్రత్యేక బౌగోలిక నేపథ్యం ఉన్న జిల్లాల్లో బీజేపీ పాగా**

**నిన్నటిదాకా అధికారంలో ఉన్న బిఆర్ఎస్, అధికారం లో ఉన్న కాంగ్రెస్ భవిష్యత్ ప్రశ్నర్ధకం..**

**తెలంగాణా బుద్ధి జీవులు, మేదావుల ఓట్లతో గెలుచినవే రెండు ఎమ్మెల్సీలు**

"సమాజగమనాన్ని అంచనా వేయగల మేధావులు, ఏది నిజం ఏది అబద్దమో చెప్పి సమాజానికి దిక్సూచిగా పనిచేసే చదువుకున్న వారు, సమాజాన్ని చీకటి నుండి వెలుగుకు నడిపించే సత్తా ఉన్న వారందరూ కలిసి వేసిన ఓట్లతోనే ఆ రెండు ఎమ్మెల్సీల గెలుపు గా బావించాలి. ఈ రెండు ఎమ్మెల్సీల గెలుపు రానున్న కాలం తెలంగాణా రాజకీయ ముఖ చిత్రం మారుతోంది అనడానికి సాంకేతంగా బావించాలి"

ప్రత్యేక బౌగోలి పరిస్థితుల నేపథ్యంల ఉన్న కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల్లో బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలువడం అనే అంశం వెనుక బీజేపీ దాని అనుబందంగా పనిచేసిన సంగ్ పరివార్ దీర్ఘ కాలిక శ్రమ, భావజాలవ్యాప్తిని తీసివేయలేము.తెలంగాణా లో జరిగిన చారిత్రక ప్రజా ఉద్యమాలు,ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధానోద్యమం 1969 నుండి రాష్ట్ర సాధన జరిగే వరకు ఒడిసి పట్టి భావజాల వ్యాప్తిని చేసింది ఆ మూడు జిల్లాలే,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దశదిశ గా నిలిచినవి, విప్లవోద్యమాలకు పుట్టినిల్లుగా వెలసిల్లాయి , సిరిసిల్లా జగిత్యాల పోరాటాలు ఇక్కడి నుండి ఆదిలాబాద్ కు విస్తరించాయి. అక్కడి నుండి నిజామాబాద్ మొత్తంగా తెలంగాణా, తెలుగునేల, భారత దేశాన్ని చుట్టాయి విప్లవొద్యమాన్ని ఆ త్యాగల నేపథ్యన్ని ఆశామాషాగా తీసివేయలేము.బీజేపీ ఆ మూడు జిల్లాల్లో ముగ్గురు ఎంపీలు ఉండవచ్చు కానీ 15జిల్లాల్లో 42అసెంబ్లీ నియోజకవర్గాల ఉన్నాయి. కాంగ్రెస్ కు 23 మంది ఎమ్మెల్యేలు ముగ్గురు మంత్రులు ఉన్నారు. కానీ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్స్ ఎమ్మెల్సీని కోల్పోవడాన్ని నిర్లక్ష్యం కన్నా ప్రత్యేక దృక్పథం లేని తనాన్ని, స్వయకృత అపరాదంగా అర్ధం చేసుకోవాల్సి ఉంటుంది. ఏళ్ల తరబడి దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ జనం నాడి కన్నా వాళ్లపై వారికి ఉన్న అతి నమ్మకమే వారిని వెనుక బాటుకు గురించేసింది బిఆర్ఎస్ అదే పద్ధతి కనుక.. పార్లమెంట్ లో రెండు సీట్లు ఉన్న బీజేపీ (జనసంగ్) తన సిద్ధాంతభావజాలం వ్యాప్తిని నిర్వీరామంగా కొనసాగించింది దాన్ని వ్యతిరేకించిన బహుళ రూపాల సిద్దాంతాలు కాంగ్రెస్, బిఆర్ ఎస్, కులసంఘాలు సామాజికసంఘాలు కమ్యూనిస్ట్ పార్టీలు, వాటి అనుబంధం సంఘాలు, టన్నులకొద్ది ఉపన్యాసాలు అవ్వి ఏవి కూడా ఆ మూడు జిల్లాల్లో చెవికి ఎక్కని పరిస్థితి స్పష్టంగా తెలుస్తోంది. దేశానికి స్వాతంత్ర్య తెచ్చిన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ కొంత కాలానికి ఆ జ్ఞాపకాలు అత్యాగాల స్ఫూర్తిని వదిలేసింది. సమాజ్ వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీలు కూడా బావ దారిద్రంలో కూరుకుపోయాయి. కాంగ్రెస్ పార్టీ ఒక సైదాంతిక పార్టీగా 1970 నుండే తమ అస్తిత్వాన్ని కోల్పోవడం ఆరంభం చేసుకుంది.శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ అయ్యాక ఆపరేషన్ గురించి మాట్లాడితే సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ కుల గణన రాజ్యాంగం,బడుగు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీ బీజేపీ కి ప్రత్యామ్నాయంగా ఎందుకు ఏర్పడాలి అనే ఒక స్పష్టమైన అవగాహనను ఏర్పాటు చేసుకోవాలి. అటువైపు గా కాంగ్రెస్ పార్టీ తన మౌలిక స్వరూపాన్ని ఏర్పాటు చేసుకోవాలి నాయకత్వం నిర్మాణం జరుగాలి. ప్రజల సమస్యలనే ఇతివృత్తంగా ప్రతిపక్షగొంతుకై నిత్యం జనం కోసం మాట్లాడే శ్రేణులతో కాంగ్రెస్ పార్టీని భర్తీ చెయ్యాలి. ఉద్యమ కేంద్రంగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దాలి అంటున్నారే.. అటు వైపు కాంగ్రెస్ పార్టీ కార్యా చరణ ఉంటే తిరిగి పూర్వవైభవం వస్తుంది అని ఆశీద్దాం!..



**చీఫ్ ఎడిటర్: వి. అయోధ్య రామయ్య**
**వాస్తవమే గమ్యం! గమనం!!**

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలపై కేసీఆర్ సమీక్ష

ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం



**హైదరాబాద్,మార్చి7:**
బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆద్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

**ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం**
**ముఖ్య అతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్**
**కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి**



**హైదరాబాద్,మార్చి7:** పార్లమెంట్ మలివిడత సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకా నున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజ య్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్టానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి7:** త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్జజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ**



**గాంధీనగర్,మార్చి7:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహారా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.

## కళ్లెదుట జలదోపిడీ జరుగుతున్నా స్పందించరా..?

**ఇంత మొద్దునిద్ర**
**సీఎంను నేనెప్పుడూ చూడలేదు : హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి7:** కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్తున్నా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లుండి చూడలేకపోతున్నారని, ఇలాంటి మొద్దునిద్ర సీఎంను నేనెప్పుడూ చూడలేదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీల కృష్ణా నీళ్ల తరలింపు కోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుట్ర చేస్తుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల ద్వారా గోదావరి వరద జలాలనే తీసుకువెళ్తున్నాం,

తెలంగాణకు నష్టం లేదు అని ఏపీ నీళ్ల మంత్రి అంటే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ మౌనం వహించడం వెనుక అంతర్యమేంటని ప్రశ్నించారు. మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉందన్నారు. గోదావరి, కృష్ణా నీటిలో తెలంగాణ వాటాను ఏపీ ఇష్టారాజ్యంగా తరలలించే కుట్రలు చేస్తుంటే ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఉత్తం కుమార్ రెడ్డి సహా ఒక్క నాయకుడికి పట్టింపు లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. "బనకచర్ల తో తెలంగాణకు ఏమి నష్టం" అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా మాట్లాడి మూడు రోజులైనా ఒక్కరూ గట్టిగా స్పందించలేదు. తెలంగాణ నీటి ప్రయోజనాలు ఈ సర్కారుకు పట్టవా అక్రమంగా నీటిని తరలించుకు పోతుంటే మొద్దు నిద్రలో ఉంటారా..? చంద్రబాబును అడ్డుకునే ధైర్యం, కేంద్రాన్ని అడిగే దమ్ము కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు లేదా? చంద్రబాబుతో బీజేపీ, రేవంత్ దోస్తీ చేస్తూ తెలంగాణను మోసం చేస్తారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బాబు, రేవంత్, బీజేపీ మధ్య లోపాయికార ఒప్పందం ఏమిటి? బిఆర్ఎస్ పార్టీ గొంతెత్తినా మీకు చలనం కలగదా? కాంగ్రెస్, బిజెపి తీరు తెలంగాణ తాగు, సాగు నీటి రంగానికి గొడ్డలి పెట్టుగా మారుతున్నది.

తెలంగాణ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పడుతున్న ఆరాటం మీకు ఎలాగూ అర్థం కాదు, కనీసం మీడియాలో వస్తున్న కథనాలను చూసైనా కదలండి. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వ జల దోపిడీని అడ్డుకోండి. కేంద్రాన్ని నిలదీయండి. రేవంత్ సహా బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వీడండి! అని హరీశ్‌రావు సూచించారు.

# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి

**అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు..**

**విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి**

**మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జిల్లా మార్చి 7**
మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మర్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో తెలంగాణ గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు గా మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ముందుగా మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లితండ్రులు మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈఓ నాగలక్ష్మి, టీ డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డి ఎస్ఓ రుక్మిణి, టీ జి సెక్రటరీ రాణి, టీజీ ప్రెసిడెంట్ వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ రామారావు, సెక్రటరీ భార్గవ్,విజయలక్ష్మి, మహిళా సంఘాల నాయకురాలు ఉష, నందిని, కార్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తునికి ఆకుల కట్టకు 5 రూపాయలు ఇవ్వాలి

**- బీడీ ఆకుల కు టెండర్ ని వెంటనే నిర్వహించాలి - ప్రూనింగ్ పనులు ప్రారంభించాలి**




**తొలి సమయం, ఇల్లందు. మార్చి, 07**
న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లందు ఏజెన్సీ ప్రాంతం లో గిరిజనుల కి ఎలాంటి పెట్టుబడి లేకుండా ఆదయాన్ని ఇచ్చే బీడీ ఆకుల సేకరణ కి ఇప్పటివరకు ప్రభుత్వం టెండర్ నిర్భహించలేదని, ప్రూనింగ్ పనులు ప్రారంభం కాలేదని, వెంటనే టెండర్ నిర్వహించిలని కోరుతూ న్యూడెమోక్రసీ మరియు అఖిలభారత రైతుకులి సంఘం ఆధ్వర్యంలో కొమరారం రెంజర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించి, వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమం ని ఉద్దేశించి న్యూడెమోక్రసీ ఇల్లందు మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, సహాయ కార్యదర్శి మోతిలాల్ నాయకులు మోకాళ్ళ క్రిష్ణ మాట్లాడుతూ తునికి ఆకుల సేకరణ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంది అని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, టెండర్ నిర్భహించలేదని, టెండర్ ని వెంటనే పిలవాలని, గతం లో బోనస్ డబ్బులు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని, కల్లేదారుల కమిషన్ పెంచాలని, బీడీ సేకరణకు వెళ్లి గాయపడిన కార్మికులకు 10 లక్షలు ఎక్స్‌గ్రెషి య చెల్లించాలని, మెరుగైన వైద్యం అందించాలని 50 ఆకుల కట్టకు 5 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం లో బోయి తండా సర్పంచ్ బానోత్ సంతు , న్యూడెమోక్రసీ నాయకులు మూడు మాలు, జోగా క్రిష్ణ, నర్సయ్య, కుంజా పాపయ్య,సుమలత పాల్గొన్నారు.

# పండితాపురంలో నేటి నుండి జాతరకు ముస్తాబైన శివాలయం

**కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హను మంతరావు**



**తొలిసమయం, ఇల్లందు.మార్చి,07**
ఈ రోజు నుండి 11 వ తారీకు వరకు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో జరిగే శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా జాతర కార్యక్రమం నాలుగు రోజులపాటు ఘనంగా జరుగుతుందని గ్రామ పెద్దలు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు తెలిపారు. శివాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో రాజకీయాలు వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత తొమ్మిది రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ నిర్వహించబడుతుందని, ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్థాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు నాలుగైదు జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలతో , ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించబడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి సుగంధం రామలిగేశ్వరశర్మ,, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లికార్జునరావు, కొమ్మిని శ్రీనివాసరావు భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్ శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడి పల్లి సైదులు దొడ్ల మల్లేష్ దండగల దేవేంద్ర అయితన బోయిన సత్యం భానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు చల్ల మల్లయ్య మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరి నాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు

# మహిళల మేధాశక్తి చాలా గొప్పది

**మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ**

**ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు**



**తొలిసమయం /మహబూబాబాద్ కొత్తగూడ 07**
మహిళల మేధాశక్తి చాలా గొప్పదని మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలోని ఎం పి యూ పి ఎస్ పాఠశాల లోని ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ పాల్గొని మాట్లాడుతూ..స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారని ప్రతి ఒక్కరు స్త్రీలను గౌరవించాలని మనందరికీ మొదటి గురువు అమ్మని స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదని, గుర్తు చేశారు.అనంతరం మహిళా ఉపాధ్యాయురాలను శాలువాలతో సన్మానం చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సరస్వతి, రాధిక, భారతి,మోహన్, రమేష్,శంకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులు పరువు హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన పిలుపు**





**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జిల్లా మార్చి 7**
సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై దాడులు పరువు హత్యలు హత్యాచారాలు జరగడం దారుణమైన విషయమని వీటిని ప్రగతిశీల శక్తులు ఖండించాలని ప్రగతిశీల మహిళా సంఘం %ఫూాఔ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరణించుకొని. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో శ్రీమతి మునిగల మహేశ్వరి అధ్యక్షత నా మహిళా సమావేశం జరిగింది మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్న మహిళల్ని కాపాడలేకపోతున్నాయని రాజ్యాంగం కూడా కాపాడ లేకపోతుందని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం మహిళల ఎడల మరింత దారుణమైన పరిస్థితి లో నికి నెట్ట వెయ్యాలని, ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం రాజ్యాంగ స్థానంలో సనత ధర్మ సూత్రాలు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తుందని ఇట్టి ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు అడ్డుకోవాలని స్త్రీలు స్వేచ్ఛ స్వతంత్ర సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె రంగారెడ్డి, %ఫూాఔ% జిల్లా సహాయ కార్యదర్శి సరోజిని, శారద, కుమారి ,శాంతమ్మ ,కృష్ణవేణి, చినతల్లి, దాసరి సాయన్న, మునిగల శివ , పాలెం చుక్కయ్య. తదితరులు పాల్గొన్నరు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో 08-03-2025 (శనివారం) నాడు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. 1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ పన్డ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చిట్ ఫండ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భద్రాది కొత్తగూడెం జిల్లా విద్యుత్ వినియోగదారులకు విజిలెన్స్ పోలీస్, విద్యుత్ శాఖ హెచ్చరిక

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో, విజిలెన్స్ పోలీస్ మరియు విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేసింది, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటుందని విజిలెన్స్ పోలీస్ స్పష్టం చేసింది. ఇటీవల కొంతమంది వ్యక్తులు విద్యుత్ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తూ, మీటర్ తిరగకుండా చేయగలమని చెప్పి డబ్బులు తీసుకుని, మీటర్ లోని కొన్ని వైర్లను కట్ చేసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నట్లు విజిలెన్స్ పోలీస్ మరియు విద్యుత్ శాఖ గుర్తించింది.ఈ చర్యలలో భాగంగా, వివిధ ప్రాంతాల్లో విజిలెన్స్ పోలీస్ మరియు విద్యుత్ శాఖ బృందాలు తనిఖీలు నిర్వహిస్తూ, దొంగతనాలను గుర్తిస్తున్నారు అని కె. వినోద్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజిలెన్స్ %డ ూాూ ా ూ% ఖమ్మం తెలిపారు.కావున, ప్రజలందరూ ఇలాంటి మోసపూరిత వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసినారు. ఎవరికైనా ఈ విధంగా అక్రమంగా మీటర్ మార్పు చేయగలమని చెప్పిన వ్యక్తులు ఎదురైనా, ప్రజల దృష్టికి వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. విద్యుత్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమని అధికారులు స్పష్టం చేశారు.

## విద్యార్థులను చితకబాదిన పిఇటి

**చర్యలకు తల్లిదండ్రుల డిమాండ్**

**మేడ్చెల్,మార్చి7:** కీసర ప్రభుత్వ పాఠశాలలో పీఈటీ ఆనంద్ దాష్టీకంతో 8మంది పిల్లలు జ్వరం బారిన పడ్డారు. ఒంట్లో బాగాలేదన్నా వినకుండా 8 మంది విద్యార్థినిలను చితకబాదాడు పీఈటీ. గేమ్స్ పీరియడ్‌లో ఆటలాడేందుకు రాలేదనే కారణంగా ఆ విద్యార్థినిల పట్ల కర్కషంగా ప్రవర్తించాడు. వారిని ఏకంగా కరెంట్ వైర్‌తో చితకబాదాడు. 8వ తరగతి చదువుతున్న ప్రణతి, వైశాలి, కావ్య, నవ్య, చరన్య, అర్చన, బ్లేస్సి, కీర్తనలను పీఈటీ దారుణంగా కొట్టాడు. కొట్టొద్దని విద్యార్థినిలు వేడుకున్నప్పటికీ పీఈటీ వినిపించుకోలేదు. తీవ్రమైన దెబ్బలతో ఇంటికి చేరుకున్న ఆ ఎనిమిది మంది విద్యార్థినిలు స్కూల్లో జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పలేదు. అయితే కరెంట్ వైర్‌తో కొట్టడంతో విద్యార్థులకు జ్వరం బారిన పడ్డారు. ఉన్నట్టుండి వారికి జ్వరం రావడంతో అనుమానించిన తల్లిదండ్రులు వారి ఒంటిపై చూడగా.. గాయాలను చూసి పేరెంట్స్ షాక్‌కు గురయ్యారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**పి యమ్ శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ లో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు**





**తొలి సమయం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7**
సుజాతనగర్ మండల కేంద్రంలోని పి ఏమ్ శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు ఎన్నో రంగాలలో ముందుంటూ వారి కృషి పట్టుదల ఫలితంగానే ఈరోజు మహిళా దినోత్సవం దేశ పురోగతికి గణనీయమైన కృషి అన్నారు భారతీయ మహిళలను సత్కరిస్తుంది అని భారతదేశంలో మహిళలు దేశీయంగా అలాగే ప్రపంచవ్యాప్తంగా సైన్స్ టెక్నాలజీ రాజకీయాలు ఆర్థిక శాస్త్రం వంటి పలు విస్తృత రంగాలలో గణనీయమైన విజయాలు సాధించారు అందువల్ల ఈ విజయాలన్నింటి వల్ల మహిళా దినోత్సవం జరుపుకుంటు న్నామని ఆమె అన్నారు మహిళ విద్యార్థుల కు స్కూల్ సిబ్బందికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముందుగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి శివరామకృష్ణ ఎల్ శ్రీనివాస రావు చంద్రమౌళీశ్వర్ రెడ్డి హరి ప్రసాద్ వెంకటరమణ పి. డి.సుధీర్ సురేష్ శోభన్ బాబు బాలాజీ ఉపాధ్యాయురాలు జ్యోతి నాగలక్ష్మి సునీత విజయ్ కుమారి తస్లీమా అయోషా కృష్ణకుమారి శకుంతల ఉషా కిరణ్మయి ధరణి విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు

# కనీస సౌకర్యాలను అదించడమే లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు

**చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి మొదటిసారి వాలీబాల్ టోర్నమెంట్లో అధిక సంఖ్యలో పాల్గొన్న క్రీడాకారులు**






**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7**
చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ఈ రోజు ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.ఎస్పీతో పాటు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ కూడా పాల్గొన్నారు.మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన ఏజెన్సీ గ్రామాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి.ఈ పోటీలలో మొత్తం 56 టీమ్ లు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠభరితంగా సుందరయ్య కాలనీ మరియు పెద్ద ఉట్లపల్లి జట్ల మధ్య సాగిన మ్యాచ్ ను ఆసక్తితో తిలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి, జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రధానంగా విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు అందేలా కృషి చేస్తూ వారికి మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందులో భాగంగానే ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొని విజేతలుగా నిలిచిన జట్లకు అభినందనలు తెలియజేసారు.ఏజెన్సీ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి మరియు మక్కువ ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు పోలీసులు శాఖ తరపున ఏర్పాటు చేస్తున్న ఇలాంటి క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ-చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువకులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొనడం చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు.నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు ఆదివాసీ ప్రజలలో ఆదరణ,నమ్మకం కోల్పోయారని అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అండగా ఉంటుందని,నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎలాంటి సహాయ సహకారాలు అందించొద్దని సూచించారు.అనంతరం ఈ పోటీలలో మొదటి బహుమతిని గెలుచుకున్న చీమలపాడు,రెండవ బహుమతిని గెలుచుకున్న సుందరయ్య కాలనీ, మూడవ బహుమతిని గెలుచుకున్న పెదుట్లపల్లి మరియు నాల్గవ బహుమతిని గెలుచుకున్న మామిడిగూడెం జట్లకు జిల్లా ఎస్పీ తమ చేతులమీదుగా బహుమతులను అందజేశారు.ఈ వాలీబాల్ పోటీలను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను మరియు సహకరించిన పీడి,పిఈటి లకు ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో %జతీజూట% అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 7**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అర్హులు మాత్రమే మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు మరియు పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసే దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎల్ వన్ లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, తొలగించడానికి గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు అర్హత కలిగి ఉండి ఎల్ వన్ జాబితాలో పేరు రాని అర్హుల పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎల్ టు మరియు ఎల్ త్రీ లో పేర్లు పొందుపరచడానికి గల కారణాలను కూడా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తండ్రికి పేరు వచ్చి పెళ్లి అయిన కొడుకు దరఖాస్తు చేసిన అర్హత ఉండి జాబితాలో రానటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తండ్రి పక్క గృహంలో నివసిస్తూ వివాహం అయిన కొడుకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు అర్హత కలిగి ఉంటే అటువంటి వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. ఎల్ వన్ అంటే శాశ్వత ఎలిజిబిలిటీ లిస్ట్ అని అయినా స్పష్టం చేశారు. ఎంపీడీవోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో జాబితాలో రాకుండా చూడాలని ఆదేశించారు.జల్ సంచేయ్ జన్ భగీదారి (%జీ ూ జీ దీ%) అమలులో భాగంగా జిల్లాలో 2024 ఏప్రిల్ నుండి చేపట్టిన ఇంకుడు గుంతలు నిర్మాణాలు, ఫామ్ పాండ్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్యాచ్ ది రైన్ ను మరింత వేగవంతం చేయడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు మరియు గ్రామాల్లో ఫామ్ పాండ్స్ లను తవ్వటానికి గల ఆవశ్యకతను ప్రజలకు తెలిసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణకు మార్చి 31 వరకు భూముల క్రమబద్ధీకరణకు కల్పిస్తున్న 25% రాయితీని అందరూ సద్వినియోగపరుచుకునే ఇలా అవగాహన చేపట్టాలని, పెండింగ్ ఎల్లారెస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## స్త్రీ, పురుష సమానత్వం కై పోరాడుదాం

**పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అందె మంగ**



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి7:**
జిల్లా కేంద్రం లోని బట్టు అంజయ్య భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పిఓడబ్ల్యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా సదస్సును జిల్లా కార్యదర్శి పూకే పద్మ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు అందే మంగ మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకు స్త్రీలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని అన్నారు ప్రభుత్వం పాలకులు చట్టాలను అమలు చేయడంలో విఫలం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ అభయ ఫోక్సో లాంటి చట్టాలు తీసుకువచ్చినప్పటికీ వాటి అమలులో పురోగతి లేదన్నారు. స్త్రీ పురుష సమానత్వం కావాలని కొట్లాడుతుంటే బిజెపి ప్రభుత్వం మత చాందస భావజాలంతో మను స్ఫూర్తిని తిరిగి పునర్జీవం చేయడానికి పూనుకొని పితృస్వామ్య భావజాలాన్ని పెంచి పోషిస్తుందని దుయ్యపట్టారు.అందుకే మహిళలు అన్ని రంగాలతో పాటు దేశంలోని అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించే విధంగా చైతన్యం కావాలని అన్నారు తమ హక్కుల కోసం గళం ఎత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు గుజ్జు కృష్ణవేణి, బట్టు భిన్నమ్మ,కళమ్మ , కందుకూరి యశోద, సోమక్క, పద్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా కార్యవర్గం.**



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 7:**
జిల్లా కేంద్రంలోని డీఈఓ ఆఫీస్ లో సూపర్డెంట్ జ్యోతి కి పిడిఎస్యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పర్మిషన్ను రద్దు చేయాలని ముందస్తు అడ్మిషన్ చేస్తున్న స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు సందర్భంగా పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదారపు నాగరాజు, బోనగిరి మధు మాట్లాడుతూ. 2025-26 విద్యా సంవత్సరానికి ఎటువంటి అనుమతులు లేకుండా అకస్మాత్తుగా జిల్లా వ్యాప్తంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో బోడ్ లు వెలిశాయని, గ్రామాలలో తిరుగుతూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్ నిర్వహిస్తూ ఎటువంటి అకామిడేషన్ చూపించకుండా బ్రోచర్లో ఫీజులను మెన్షన్ చేయకుండా తల్లిదండ్రుల దగ్గర వాళ్ళ అమాయకత్వం ఆసరా చేసుకొని లక్ష నుంచి లక్షన్నర వరకు ఫీజు ఉందని చెప్పి ముందుగా 10,000 కట్టి స్లాట్ బుక్ చేసుకోవాలని ప్రచారానికి దిగారని తెలిపారు. కావున తక్షణమే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి కార్పొరేట్ విద్యాసంస్థను గిరిజన ప్రాంతాల్లో రాకుండా ఉండాలంటే పర్మిషన్ ఇవ్వవద్దని అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఇదే విషయమై డీఈవో కార్యాలయంలో స్కూలు పర్మిషన్, యాజమాన్యం వైఖరి పై స్పందించిన అధికారి తక్షణమే చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మునగాల మహేష్ టౌన్ అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి సుస్మంత్ పాల్గొన్నారు.

**సుభాష్ నగర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో"**

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



**తొలి సమయం, ఇల్లందు మార్చి,07.**
ఈరోజు సుభాష్ నగర్ గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డు సెంటర్లో సీతారామ జిరాక్స్ షాప్ ముందు గుర్తుతెలియని వ్యక్తి మరణించడం జరిగింది ఈరోజు ఉదయం వ్యక్తి మృతిని గుర్తించి పోలీస్ రెవెన్యూ శాఖల అధికారులకు సమాచారం అందించడం జరిగింది సీఐ సత్యనారాయణ గారు ఘటన స్థలాన్ని సందర్శించి మృతున్ని పరిశీలించినారు సదరు మరణించిన వ్యక్తి సుభాష్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొంతకాలంగా భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్టు సమీప వ్యాపారులు తెలియజేయడం జరిగింది దీనితో అనాధ మృతదేహంగా భావించి సుభాష్ నగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సదరు మృతదేహాన్ని ఖననం చేయవలసినదిగా పై అధికారులు ఆదేశించారు ఈ మేరకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

# 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

**ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

**హైదరాబాద్,మార్చి7:** గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ గ్ర÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

# మహిళల సాధికారితకు పెద్దపీట

**వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం**

**ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్తికాభివృద్ధి**

**మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క**



**హైదరాబాద్,మార్చి7:** రాషట్ర మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ, అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## జనసేనలో వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

**అమరావతి,మార్చి7:** వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.

# "ఆదివాసి ధార్మిక పరిషత్"

**ఈ దేశ మూలవాసులైన, ఆదివాసీ తెగల**

**అతి పురాతనమైన సాంస్కృతిక పునరుద్ధరణ ద్వారానే ఆదివాసీ తెగల ఐక్యత, అభివృద్ధి సాధ్యం**

**అంతేకాదు సమాజంలోని అన్ని రుగ్మతలకు అధ్యాత్మిక మార్గమే ఏకైక పరిష్కారం**

**"ప్రజాపోరాటం"**

జోడేఘాట్ నుండి మొదలైన ఆదివాసీ తెగల ప్రజాపోరాటం అతి కొద్దికాలంలోనే ఎవరూ ఊహించని స్థాయిలో 9 డిసెంబర్ 2017న హైదరాబాదు సరూర్ నగర్ వేదికగా లక్షలాది ఆదివాసి గొంతుకలు, మా రాజ్యాంగ హక్కులను 1976 నుండి చట్టబద్ధత లేకుండా కొల్లగొడుతున్న వలస గోర్ బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని తుడుం మోగించడమే కాకుండా, ఉద్యమ నేత ఆదిలాబాద్ ఎంపీ గా గెలుపొందిన తరువాత సమస్య పరిష్కారం కోసం 9 డిసెంబర్ 2019న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో దాదాపు లక్షమంది ఆదివాసీలతో నిర్వహించిన 'ఆదివాసి అస్థిత్వ గర్జన సభ' ప్రజాపోరాటంలోనే చారిత్రాత్మకమైన అదివాసి తెగల సభ.

ఈ ప్రజాపోరాటం ద్వారానే భారత రాజ్యాంగం గుర్తించిన ఆదివాసి తెగలకు జరుగుతున్న అన్యాయాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్ళడంలో విజయవంతమైనా, జరుగుతున్న అన్యాయానికి ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి న్యాయం జరిగే సూచనలు కనిపించడం లేదని యావత్ ఆదివాసీ సమాజం ఆందోళనలో వుంది.

**జాతి అస్థిత్వం కోసం భవిష్యత్ లో 9 డిసెంబరు న ఇంకా బలమైన ప్రజాపోరాటం జరగదని చెప్పలేం.**

**'న్యాయ పోరాటం"**

జాతిలో పుట్టి, జాతి రిజర్వేషన్ ద్వారా ఉద్యోగ లబ్ధి పొందిన తొలితరం రిటైర్డ్ ఉద్యోగులు, నేటి తరం ఉద్యోగులు జాతి భవిష్యత్ తరాలకు జరగబోయే నష్టాల గురించి ఆలోచించి 9 డిసెంబర్ 2017 మీటింగ్ స్ఫూర్తితో 31 డిశంబర్ 2017 న హనుమకొండలోని హోటల్ శ్రేయాలో దాదాపు 70 మందికి పైగా రిటైర్డ్ ఉన్నత ఉద్యోగులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రొఫేసర్లు సమాలోచన చేసి జాతి ప్రయోజనాలకోసం చట్ట బద్ధత లేని గోర్ బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించడానికి సుప్రింకోర్టు ద్వారా న్యాయ పోరాటం చేయాలని, ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న అన్ని పార్టీలకు కనువిప్పు కలిగించేలా, చట్టసభల ద్వారా భారత రాజ్యాంగంలోని అర్టికల్ 342 ప్రకారం గుర్తించబడిన ఆదివాసి తెగలకి విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలతో పాటు, ఏజన్సీలోని భూములు, అడవిపై హక్కులు దక్కేలా తగిన తీర్పుకోసం 2018 సం.లో వేసిన పిటీషన్లు, నేడు విచారణ దశకు ( 2-4-2024) చేరుకోవడం యావత్ ఆదివాసీ సమాజం హర్షిస్తున్నా, ఎక్కడో చిన్న అనుమానం ప్రతి ఆదివాసి మేధావిని వేదిస్తుంది. కారణం ఆర్టిఐ ద్వారా సేకరించిన ఆధారాన్ని కూడా మార్చివేయగల స్థానంలోనికి ఆర్టికల్ 342 ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చబడనటువంటి వ్యక్తిని సభ్యునిగా నియమించడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఎన్ని అనుమానాలు వేధిస్తున్న చట్టానికి కావలసిన వేల పేజీల ఆధారాలు, ఆర్టీఐ ద్వారా కేంద్రం నుండి సేకరించిన సమాచారంతో యావత్ ఆదివాసీ సమాజానికి న్యాయమైన తీర్పు వస్తుందని ఆశించడంలో తప్పులేదు.

**"రాజకీయ పోరాటం"**

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగానికి లోబడి, రాజ్యాంగ అధికరణల ప్రకారం ప్రతి వ్యక్తికి తన హక్కులు సాధించడం ద్వారా అభివృద్ధి చెందే రాజ్యాంగ హక్కులను కాపాడవలసిన బాధ్యత చట్ట సభలలో ఆ జాతి పేరుతో ఎన్నిక కాబడే ప్రతి నాయకుడు లేదా నాయకురాలిపై వుంది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ జాబితాలో కలపబడని, 1976 ఎమర్జెన్సీ కాలంలో ఒక జీవో ద్వారా డి ఏంటి లుగా 2% రిజర్వేషన్లను పొందినటువంటి సంచార జాతులు, ఏవిధంగా అదివాసి తెగల 4% రిజర్వేషన్ ప్రయోజనాలను అక్రమంగా, చట్టబద్ధత లేకుండా దోచుకుంటున్నా, రాజకీయ పదవుల కోసం చట్టసభల్లో కానీ, పార్టీ సమావేశాల్లో కానీ, జాతి సమావేశాల్లో కానీ మాట్లాడని వైఖరి వల్లే , నేడు యావత్ ఆదివాసి సమాజం రాజకీయ పోరాటానికి జాతి గొంతుకను వినిపించే నాయకులను, మేధావులను చట్టసభలకు పంపించాలని అన్ని పార్టీలను వేడుకుంటున్నా, కనీస స్పందన లేకపోవడం, ఒక వేళ అవకాశం ఇచ్చినా, వెన్నెముకలేని బినామీ నాయకులకు ఇవ్వడాన్ని యావత్ ఆదివాసీ సమాజం జీర్ణించుకోలేక పోతుంది. అందుకే జాతి గొంతుకను పోరాట వీరుల స్ఫూర్తితో వినిపించే నాయకులను స్వతంత్రంగా ఎన్నికల బరిలో వుంచడానికి ఆదివాసి సమాజంలోని మేధావులు, ఉద్యోగులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడానికి వారి వ్యక్తిత్వం, నీతి, నిజాయితీ, నిబద్ధత, జాతి ప్రయోజనాలు తాకట్టుపెట్టని నిఖార్సైన 100% అదివాసి బిడ్డలను రాజకీయ పోరాటానికి సిద్ధం చేసే కార్యాచరణ మొదలైనది.

**"సాంస్కృతిక పోరాటం"**

ప్రతి జాతి మనుగడకు, అస్థిత్వానికి ఎంతో ముఖ్యమైన సాంస్కృతిక మూలం మరిచి పోకుండా జాతి హక్కుల కోసం పొరాడినప్పుడే, పాలకులు కానీ, సమాజం కానీ ఆ జాతి రాజ్యాంగ హక్కుల పట్ల ఆలోచిస్తుంది. అందుకే ఈ దేశంలోని మూలవాసులైన, విభిన్న సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కలిగిన, సృష్టి మనుగడ కోసం అవసరమైన పంచభూతాలను, మానవ జన్మ కు కారణమైన పితృ దేవతలను (వేల్పులు) అరాధించే గొప్ప సంస్కృతి కలిగిన ఆదివాసి తెగలు, నాగరికత పేరుతో తమ జాతిపై జరిగే దోపిడినీ, అన్యాయాలను అరికట్టడానికి సాంసృతిక పరంగా ఐక్యత కావాల్సిన అవసరం వుంది.

అందుకే గత 5 సంవత్సరాలుగా ఆదివాసి తెగల సాంస్కృతిక పునరుద్ధరణ కోసం, ప్రత్యేకించి కోయతూర్ తెగల వేల్పుల సంస్కృతి, వనదేవతల శక్తి కేంద్రాల అభివృద్ధి కోసం, తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి ఏజెన్సీ నుండి ఆదిలాబాద్ వరకు గల అన్ని తెగల దేవీ,దేవతల సందర్శనలతో పాటు, ఆదిమ తెగలకు చెందిన కొండరెడ్లు, చెంచుల ప్రాంతాలను కూడా సందర్శిస్తూ, పక్క రాష్ట్రాలైన చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒరిస్సా ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని ఆదివాసి ప్రాంతాలను, అదివాసి తెగల అధ్యాత్మిక కేంద్రాలను సందర్శిస్తూ భవిష్యత్లో ఒక గొప్ప సాంస్కృతికి ఉద్యమాన్ని నిర్వహించడానికి, తద్వారా స్వాతంత్ర్యనంతరం భారత రాజ్యాంగలోని 5వ,6వ షెడ్యూలు చట్టాల ద్వారా ఈ దేశంలోని ఆదివాసీ తెగలను షెడ్యూల్డ్ ట్రైబ్ గా (%ూ%) గా గుర్తించి, వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి చట్టసభల ద్వారా పర్యవేక్షించమన్నారో తెలియచేయడానికే యావత్ ఆదివాసి సమాజం సాంస్కృతిక ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన సమయం అసన్నమైంది.

సర్వేజనా సుఖినోభవంతు, మానవసేవే మాదవ సేవ అని మనసా, వాచా, కర్మణా ఆచరించే ఆదివాసీలదే అంతిమ విజయం.

**జై ఆదివాసీ! జై భారత్!!**

**చుంచు రామకృష్ణ**

**ఆదివాసీ తెగల సమన్వయకర్త**

**కోయపున్నెం ధర్మ ప్రచారక్**

**ఆర్కే 76**

# మహిళలు వారి హక్కులు,చట్టాల పట్ల అవగాహన కలిగి చైతన్యవంతుల వ్వాలి




**తొలిసమయం, ఇల్లందు.మార్చి 07 :**

మహిళలు వారికి కల్పించబడిన హక్కులు,మహిళల చట్టాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి చైతన్యవంతులుగా మెలిగిన నాడు మహిళలపై జరిగే దాడులు, ఆకృత్యాలు,అణచివేతలు తగ్గడానికి అవకాశం కలదని, అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించి,రక్షణ కల్పించాలని,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని,లైంగిక దాడులకు పాల్పడే వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని, పని ప్రదేశాలలో మహిళలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి రక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లందులోని సత్యనారాయణపురంలో సభాధ్యక్షురాలు పూర్ణిమ అధ్యక్షతన జరిగిన మహిళా చైతన్య సదస్సులో ముఖ్యఅతిథి ఐసిడిఎస్ ఇల్లందు ప్రాజెక్టు సిడిపిఓ అరుణ కుమారి మరియు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జె.సరళ అన్నారు.జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు,రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఎస్.పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అమ్మాయిలను వారి అభీష్టం మేరకు విద్యలో మరియు వారికి నచ్చిన రంగాలను ఎన్నుకునేటట్లు ప్రోత్సహించాలని, అమ్మాయిలను అబ్బాయిలను సమానంగా చూడాలని,మహిళలు రాజకీయ రంగంలో రాణించేటట్లు పురుషులు ప్రోత్సహించి చట్టసభల్లో వారికి సమాన అవకాశాలు కల్పించాలని,టిపిటిఎఫ్ మహిళల హక్కుల సాధనకు,వారికి గల చట్టాల అమలుకు,మహిళలకు జరిగే అన్యాయాలను ఎదిరించుటకు,వారిపై దాడులు చేసే వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించేటట్లు ఉద్యమిస్తుందని, మహిళలు వంటింటికే పరిమితమనే నానుడిని తిప్పి కొట్టాలని,మహిళలు తమని తాము తక్కువ అంచనా వేసుకోకుండా మహిళా శక్తి అంటే ఏమిటో చూపించాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.భాగ్యరావు,మండల ప్రధాన కార్యదర్శి పి.సర్వేశ్వరరావు,పూర్వ జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాసరావు,పూర్వ జిల్లా ఉపాధ్యక్షులు యం.అంతోని,జిల్లా కౌన్సిలర్లు డి.ఈశ్వర్,రాజారత్నం, వెంకటేశ్వర్లు,నాగుల్ మీరా, వజ్జ రమేష్,కవిత,నీలిమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలకు సానుభూతి కాదు..సాధికారత అవసరం

**కేసు విచారణ సందర్భంగా మహిళా జడ్జి వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,మార్చి7**

మహిళలకు సానుభూతి కాదని, సమాజంలో సాధికారత అవసరమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా జడ్జీలలో ఒకరైన జస్టిస్ ఎం.త్రివేది మౌఖికంగా వ్యాఖ్యానించారు. బాధితురాలి పట్ల అందరి సానుభూతి ఉందని లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా నిందితుడి తరపున వాదిస్తున్న న్యాయవాది సమర్థిస్తుండగా.. జడ్జి ఖండించారు. 'మహిళలకు సానుభూతి అవసరంలేదు. చట్టాలను సమర్థవంతంగా, కఠినంగా అమలు చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించాలని జస్టిస్ త్రివేది పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది స్పందిస్తూ.. ఇళ్లలో మహిళలకు అధికారం ఇవ్వాలి. అది జరుగుతోందని అన్నారు. ఈ వ్యాఖ్యలను జడ్జి మరోసారి ఖండించారు. కేవలం ఇళ్లలో ఉన్న మహిళల గురించి మాత్రమే కాదని అన్నారు. సమాజంలో ప్రతి చోటా ఉన్న మహిళలందరికీ సాధికారత అవసరమని జడ్జి స్పష్టం చేశారు. జడ్జి వ్యాఖ్యలతో న్యాయమూర్తి ఏకీభవిస్తూ.. 'అవును .. ప్రతి చోటా ' అని జోడించారు.నిందితుడు ఏడు నెలలుగా జైలులో ఉన్నాడని న్యాయవాది వాదించారు. తమిళనాడుకి చెందిన ఈ కేసు అత్యాచారానికి సంబంధించినది. బాధితురాలి మెడపై చిన్న గాయం మాత్రమే ఉందని, హత్యాయత్నం కేసు కాదు. దీంతో శిక్షను పున:పరిశీలించాల్సి వుందని న్యాయవాది వాదించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS